VISALA ANDHRA Phone No. 76301 ఉదయం Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 156 | విజయవాడ 9—10—1977 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఎకరంలుద్వారా	రోడ్డుద్వారా
వెల చందా	9–20	9–80
మూడు వెలలు	27–60	29–40
ఆరు వెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

బెంగాల్ ల్యాంపును మార్గమామును ప్రకాశవంతంచేయును
బెంగాల్ భారత దేశ మొదటి ల్యాంపు ఫ్లూరసెంట్ ట్యూబులు
కె.ఎస్.ఎ కార్పొరేషన్. విజయవాడ-10
జి.ఎ.పరశురామ్ & కో లకడికాపూల్, హైదరాబాద్-4 A.P

గాంధీ సిద్ధాంతాలను తిరస్కరించిన దేశ యువతరం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 8

గాంధీ మహాత్ముని సిద్ధాంతాలను మన దేశ యువతరం తిరస్కరించిందని రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ నేడిక్కడ ఆందోళనను వ్రకటించారు.

గాంధీ కొండపై జరిగిన వజ్రతో శ్రీమతి ముఖర్జీ వ్రసంగించారు. పాశ్చాత్య దేశాలలో వి యువతరానికి ఆస్తిపుండేఏమీలేకుండా వున్నారని అన్నారు. మనదేశ యువతరాన్ని గాంధీజి బోధనల వైపు మళ్ళించాలని లేక పోతే పాశ్చాత్య యువతరంలా మారగల ప్రమాదం వున్నదని అన్నారు.

గాంధీ కొండ అభివృద్ధికి విధులు నేకరించే విధానాన్ని వ్రస్తావిస్తూ వ్రజలనుండి విరాళాలు స్వీకరించాలని కోరారు. వహోయ పడవలసిందిగా వ్రభుత్వాన్ని తాము కొంతవరకు కోరగలమన్నారు.

శ్రీ వ్రభాకర్‌జీ స్వాగతం చెవుతూ గాంధీ కొండ చరిత్రను వివరించారు.

గాంధికొండ వంస్థ కార్యదర్శి డాక్టర్ కె శంకర్ నివేదిక వవర్నిస్తూ గాంధీకొండ అభివృద్ధికి వెంటనే 25 వేల రూపాయలు అవసరమన్నారు. శ్రీమతి చెల్లాయమ్మ వేదిక నలంకరించారు.

డాక్టర్ పి. లలితాబాయి, శ్రీమతి కామేశ్వరీ శంకర్ గవర్నరును పుష్పమాలాలంకృతులను చేశారు. శ్రీ వై. రామచంద్రరావు ఎండోలను చదివారు. శ్రీ కొత్తా పూర్ణానందం కార్యక్రమాన్ని నిర్వహించారు.

వారం రోజులుగా గాంధీకొండపై విద్యార్థులకు రాష్ట్రీయాంశాల వక్తృత్వ పోటీలను శ్రీమతి వీణా కామరాజు ఆధ్వర్యాన మహిళా ఎంక్షన కమిటి నిర్వహించింది. ఇందులో విజేతలకు గవర్నరు బహుమతులను అందచేశారు.

దొంగనిల్వకు, బ్లాక్ మార్కెట్‌కు అనువైన పరిస్థితులు కల్పిస్తున్న ఆహార విధానం

జనతా ప్రభుత్వ ఖరీఫ్ విధానంపై కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఆహారధాన్యాల స్వేచ్ఛా వాణిజ్య క్రమాన్ని పూర్తి చేసిన జనతాపార్టీ వ్రభుత్వ ఖరీఫ్ విధానంపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసింది.

అనేక నిత్య జీవితావసర వరకుల ధరలు పెరుగుదల కొనసాగుతున్న దృష్ట్యా వ్రభుత్వ విధానం ఇటు వినిమయదారులకు, అటు ఉత్పత్తి దారులకు వినాశకరంగా పరిణమించబోతున్నదని కార్యవర్గం ఒక తీర్మానంలో హెచ్చరించింది.

ఎటువంటి పరిమితి, లేక ఆంక్షలు లేకుండా అన్ని రకాల ఆహార ధాన్యాలు కొనడానికి, రవాణా చేయడానికి, నిల్వచేయడానికి ఇప్పుడు వ్యాపారులకు స్వేచ్ఛ లభించింది. అందువల్ల దొంగ నిల్వలకు, బ్లాక్ మార్కెట్‌కు అత్యంత అనువైన పరిస్థితులు కల్పించబడ్డాయి అని తీర్మానం పేర్కొంది.

నిర్బంధ నిల్వలపై లెవీని రద్దు చేయమని కొండమేగాక కొనాయి. కలకత్తా లో రేషనింగ్‌ను కూడా రద్దు చేయాలని కోరేటంటి ధైర్యాన్ని జనతా వ్రభుత్వ ఆహార విధానం వ్యాపారులకు ఇచ్చింది వేదగా రైతులుండే వ్రభుత్వం కొనుగోలు చేయబోదని కూడా ఆహార మంత్రి నూదన్‌పాయంగా చెల్లడించారు. అంటే వ్యాపారులు వారిని కూడా దోచుకుంటారన్న మాట.

స్వేచ్ఛా వ్యాపార పునరుద్ధరణ, వ్రభుత్వ పంపిణీ వ్యవస్థను ఎత్తివేస్తామని, పటిష్టం చేస్తామని జనతాపార్టీ తన ఎన్నికల వ్రణాళికలో యిచ్చిన వాగ్దానానికి వ్యతిరేకంగా వున్నదని తీర్మానం పేర్కొన్నది. ఈ చర్యను అస్సాం, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, కేరళ వ్రభుత్వాలు విమర్శించాయి అంటే ఆ వ్రభుత్వాలలో సంబంధపడుండాగానే, లేక వాటి అభిప్రాయానికి విరుద్ధంగానే ఈ చర్య తీసుకున్నట్లు విదితమౌతోంది.

వ్రభుత్వం తన ఖరీఫ్ విధానాన్ని పునః పరిశీలించాలని, స్వేచ్ఛా వాణిజ్యాన్ని పునరుద్ధరించే వ్రస్తుత క్రమాన్ని మానుకోవాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. ఆహారధాన్యం బొకు వ్యాపారాన్ని వ్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ద్వారా మాత్రమే వ్రభుత్వ పంపిణీ వ్యవస్థకు ఆహార ధాన్యాలు పరంతరాయంగా సరఫరా చేయడం గాని, రైతులకు వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం గాని సాధ్యమవ్వ స్పష్టీకరించింది.

టెలివిజన్‌లో గిర్ సింహం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఇంతకాలం వన్యమృగాలపై డాక్యుమెంటరీ చిత్రాలను దిగుమతి చేసుకుంటున్న 'దూరదర్శన్' గత రాత్రి "గిర్ సింహం" అ నేవ్యదేశీ చిత్రాన్ని ప్రదర్శన చేసింది.

నరేష్ గణేష్ అనే సోదరులు గిర్ అడవుల్లో మూడునెలలు మకాంవేసి ఈ చిత్రం నిర్మించారు. 1960 దశకంలో ఖ్వాజా అహ్మద్ అబ్బాస్ ఆ సింహంపై చిత్రం నిర్మించారు. మళ్ళీ వాటిని ఇప్పటికి తెరకెక్కించడం జరిగింది.

పూనా పిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన వరేష్‌బేడీ సహకారంతో మాట్లాడుతూ వన్యమృగ సంరక్షణ వారంలో విడుదలయ్యే ఈచిత్రాన్ని వ్రజలు ఆదరించగలరని ఆశాభావం వ్యక్తంచేశారు.

"గిర్‌సింహం" వంటి చిత్రాలను వ్రభుత్వం ప్రోత్సహిస్తుందనీ, డాక్యుమెంటరీలను దిగుమతి చేసుకునే బదులు దేశంలోని వన్యమృగ కేంద్రాలను నిర్మాణం వినియోగించుకోవాలని వారిని కేంద్ర సమాచార వ్రసార మంత్రి శ్రీ అద్వానీ విన్న విల్చాంగలో అన్నారు.

మొరార్జీచే నిత్యం 'జీవజల' పానం

అండెన్, అక్టోబరు 8

భారతదేశ వ్రధానమంత్రి శ్రీమొరార్జీ దేశాయ్ చిరకాలంగా నిత్యం తన మూత్రాన్ని సేవిస్తున్నారు. ఇది "జీవ జలం" అంటారాయన.

నూఢిల్లీలో జరిపిన చిన్నఇంటర్వ్యూ గురించి అండన వార వత్రిక "స్పెక్టేటర్"లో జాలియన్ రాబర్టుసన్ యిలా రాశారు: "మీరు మీ మూత్రాన్నే తాగుతున్నారట! నిజమే నా! అని సూటిగా అడిగేశాను"

"గత ఐదారు సంవత్సరాలుగా ఉదయమే నా సొంత మూత్రం ఒక గ్లాసెడు - దాదాపు ఆరూ! ఎనిమిది ఔన్సులు పుచ్చుకొంటున్నాను" అని శ్రీ మొరార్జీ సమాధాన మిచ్చారు.

విధానాంశాలపై జనతాపార్టీలో మల్లగుల్లాలు

కార్యవర్గ సమావేశం వాయిదా నిర్ణయంవల్ల జటిలమైన పరిస్థితి

(ఐ. పి. ఏ)

న్యూఢిల్లీ, అక్టోబరు 8

గాంధీనగర్‌లో అక్టోబరు 18 నుండి జరగవలసిన కార్యవర్గ సమావేశాన్ని వాయిదా వేయాలని జనతాపార్టీ తీసుకున్న నిర్ణయంవల్ల పాలక పార్టీ, ప్రభుత్వం ఎదుర్కొంటున్న అనేక అనరిష్కృత సమస్యలు వెనక్కు నెట్టబడ్డాయి ఫలితంగా పార్టీ తీవ్రమవ్వడం గల అనేక పర్యవసానాలను ఎదుర్కొనవచ్చు.

రాష్ట్రాలలో, జిల్లాలలో పార్టీకి ఒక స్వరూపం యిచ్చేందుకు ఇటీవల ప్రారంభించిన క్రమానికి ఈనిర్ణయంవల్ల తీవ్ర విఘాతం ఏర్పడింది, సవ్వే సంవత్సరం ప్రారంభంలో జాతీయమహానభను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకూడా వాయిదా పడింది. అనుకున్న దానికంటే దీర్ఘకాలం జనతాపార్టీ అతుకుల బొంతగానే కొనసాగవచ్చు.

అహేతుకమయిన కారణం

కార్యవర్గ సమావేశానికి నిర్ణయించిన తేదీలు కొంతమంది జనతాపార్టీ అగ్రనాయకులకు అనుకూలంగా లేనందున సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని చెప్పే కారణం సహేతుకంగా లేదు. గాంధీనగర్ సమావేశం వాయిదా వల్ల విధానాలకు పార్టీనిర్మాణానికి, వ్యక్తులకు సంబంధించిన సమస్యలు, మరింత తీవ్రతరం కావడం తప్పదని అయిష్టంగానే అయినా జనతా వర్గాలు అంగీకరించాయి.

అగ్రనాయకుల మధ్య భేదాలు

గ్రూపులు, వ్యక్తులమధ్యవిభేదాలను పరిష్కరించడానికి పార్టీ పునర్నిర్మాణంలో ఏ లాంటి ప్రయత్నాలు చేయక పోవడం పరిస్థితిని మరింత క్షీణింప చేసింది. పార్టీ అగ్రనాయకుల మధ్య వున్న విభేదాలను తొలగించడానికి గతంలో తీసుకొన్న తీర్మాల వల్ల పరిణామం సాధించబడలేదు. ఈ ప్రయత్నాలను ప్రారంభించినవారు వ్రస్తుతం వాటికి దూరంగా వుండాలని నిర్ణయించుకున్నారు. ఇంతటి సంక్షోభంలో కూరుకుపోయిన పార్టీని రక్షించే నాధుడెవరో జనతా పార్టీలోని వారెవరికి తెలియడం లేదు.

జనతా పార్టీ వ్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది ఇవి నానాటికి తీవ్రరూపందరిస్తున్నాయేతప్ప తరగటం లేదు. ఈ విషయంపై ఢిల్లీలో జరిగిన కార్యవర్గ సమావేశంలో నిర్మాణాత్మకంగా తర్కాలు జరిగాయి

గాంధీనగర్ సమావేశంలో పీటికి పరిష్కార మార్గాలు కనుగొనబడి వచ్చునని బహుశా పార్టీగా జనతాపార్టీని పటిష్టపరచడం చేయటానికి ఇది వహాయ పడవచ్చునని అందనా వేయలేకుండింది. అయితే సమావేశం వాయిదా పడటంతో అందరాన్నీ తల్లడిల్లించినట్లయ్యింది

ఆర్. ఎస్.ఎస్. దాని కార్మిక విభాగం, ఏ ఎం ఎస్, విద్యార్థి విభాగం ఎ.బి.వి.పి పాత్ర జనతా వర్గాలలో తీవ్రవివాదాన్ని రేకెత్తించింది. ఈవివాదం పార్టీ విసమైక్యతకే దారి తీసే క్రమాన్ని స్థగించిన చేసింది.

జనతాపార్టీ భాగస్వామ్య పార్టీల మధ్య గణవిభేదాలు కొనసాగుతున్నకారణంగానే జనసంఘకు కంచుకోటగా వరిగణించబడుతున్న ఢిల్లీలోను ముఖ్యరాష్ట్రాలైన యు. పి దీహోద ఎంటి రాష్ట్రాలలో కేవలం కార్యాలయ కమిటీలను ఏర్పాటు చేసే కర్తవ్యంకూడా నిలిచిపోయింది.

బహుళజాతి కంపెనీల పట్ల మోజు

ఆర్థిక విధానాలపై తీవ్రమైన విభేదాలు పార్టీకి పెద్ద సమస్యలను సృష్టించాయి ఉదాహరణకు ఆర్థిక విధానాన్ని రూపొందించడానికి ముందే పంచవర్ష ప్రణాళిక స్థానంలో రోలింగ్ ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించింది.

బహుళజాతి కంపెనీల పట్ల కొంతమంది మంత్రులు చూపుతున్న మోజు, ఆమోదయోగ్యమైన పారిశ్రామిక పరిశోధనా సంస్థలిని అస్థిరత్వం పాలుచేయటానికి గతంలో తీసుకున్న యత్నాలు పార్టీలో అనేకమందికి మింగుడు పడడంలేదు. ప్రణాళికా ప్రాధాన్యతలు, ఆర్థిక వ్యవస్థ బాగా పరిశ్రమల రంగం, వ్యవసాయ రంగం పాత్ర, స్థానంపై ఏర్పడిన వివాదం పరిష్కరించ బడనేలేదు.

అత్యంత ప్రాధాన్యత గల ఏకోన్మత సమస్యపై జనతాపార్టీ నాయకులు, ఒకరిపై ఒకరు విమర్శలు విసురు కుంటూనే వున్నారు.

వ్రస్తుతం పార్టీలో వీరిని అదుపు చేసే వారు కనిపించడం లేదు. ఎందుకంటే సమిష్టి విధానమంటూ ఏదీలేదు. ఎవరి దారి వారిది. ఎవరి గ్రూపు, సంస్థా అంతిదిగా కనిపిస్తున్నది. పార్టీలో వ్రస్తుతం నెలకొనివున్న పరిస్థితి పూర్వరంగంలో పరిశీలిస్తే మాజీ వ్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని బేషరతుగా ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ విడుదల చేయడం జనతా పార్టీపై ఎంతవ్రభావాన్ని కలుగజేసిందీ అర్థం చేసుకోవచ్చు. జనతాపార్టీ తన రాజకీయ పాత్రను నిర్వహించాలంటే వ్రస్తుతం దిక్కుతోచని స్థితిలో ఎంతో కాలం కొనసాగ లేదనేది నిశ్చయం. అయితే ఈ పరిస్థితినుండి ఎలా బయటపడాలన్నది పెద్ద వ్రశ్న.

శ్రీ వెంగళరావు రాజీనామాకు శ్రీ తెన్నేటి విశ్వనాథం డిమాండ్

విశాఖపట్నం, అక్టోబరు 8

"బార్గవా కమిషన్ రికార్డు చేసిన వాస్తవాలు దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు రాజీనామా చేయాలని రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు డిమాండ్ చేశారు.

కమీషన్ రికార్డు చేసిన వాస్తవాలాలు దాదాపు అన్ని శ్రీ వెంగళరావుకు వ్యతిరేకంగా వున్నాయి అని తెలిపారు. పెద్దమనిషిగా ఆయన రాజీనామా చేయాలని శ్రీ విశ్వనాథం వత్రికల వారితో వ్యాఖ్యానించారు.

ఆయనాలాంటి పెద్దమనిషి వుండటానికి, తన స్వంత ప్రతిష్టను పెంచుకోవడానికి శ్రీ వెంగళరావు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగంచేసి శ్రీ వెంగళరావు యిటీవల చేస్తూన్న వర్యటనలన్నిటి తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడానికేనని శ్రీ విశ్వనాథం అన్నారు. తీవ్ర మీరలా ఎదుర్కొంటారని వ్రశ్నించగా "వ్రజలే నిర్ణయిస్తారు" అని జవాబిచ్చారు

ఏవిషయంలోనైనా వాస్తవాలల్లో పొల్లాడకుండా తన పార్టీ సిద్ధంగా వుందని చెబుతూ "ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరగకపోతే జనతా పార్టీ నాశనమయిపోకుండా నిలబెట్టడానికి సన్నద్ధంగా వున్నాను." అని శ్రీ తెన్నేటి చెప్పారు.

అక్టోబరు 25 నాటికి జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తామని, వచ్చేనెల మొదటి వారంలో నియోజకవర్గాలవారీ కమిటీలు ఏర్పడుతాయని ఆయన చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని చేపట్టడంలో కొంత ఆలస్యమవుతుందని, అయితే విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడం ఖాయమని శ్రీ విశ్వనాథం చెప్పారు.

ముందు బ్లాస్టు ఫర్నేస్ నెలకొల్పి, ఆ తర్వాత దాన్ని సమగ్ర ఉక్కు కర్మాగార సముదాయంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన వున్నట్లు తాను కేంద్ర నాయకులతో జరిపిన చర్చల్ని బట్టి స్పష్టమవుతున్న దన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీపై విచారణకు ప్రత్యేక కోర్టులు అవసరంలేదు

లక్నో షతికాగోష్ఠిలో హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ప్రకటన

లక్నో, అక్టోబరు 8

మాజీ వ్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేరాలపై విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటుచేసే వ్రశ్నలేదని కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ వ్రకటించారు.

ఆమె చేసిన నేరాలపై విచారణకు దేశంలోవున్న చట్టాలే సరిపోతాయని ఆయన అన్నారు.

మాజీ వ్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అరెస్టు, విడుదల చరిత్రంగా జనతా పార్టీ వ్రభుత్వ వ్రతిష్ట గణనీయంగా తగ్గిందనటాన్ని శ్రీ చరణ్‌సింగ్ తిరస్కరించారు.

తప్పుడు వ్రచారం వరితంగా కొన్ని దేశాలలో శ్రీమతి గాంధి అరెస్టుపై కొంత పొరపాటు అభిప్రాయం వున్నదని వత్రికా గోష్ఠిలో శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

శ్రీమతి గాంధీపై వ్రభుత్వం తీసుకున్న ఏ చర్య అయినా చట్ట పరిధిలోనే తీసుకోవటం జరిగిందని, దానిపై ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు.

మరో వ్రశ్నకు సమాధానమిస్తు ఎమర్జెన్సీలోకాంగ్రెస్ వ్రభుత్వంచేసినఅత్యాచారాల విచారణ బాధ్యతను షా కమిషన్‌కు అప్పగించటం జరిగిందన్నారు. శ్రీమతి గాంధి అవినీతి చర్యలకు సంబంధించిన రెండు ప్రాథమిక సమాచార నివేదిక(ఎఫ్.ఐ.ఆర్.) లకు షా కమిషన్‌కు సంబంధం లేదని, కమిషన్ పరిధిలోకి యివిరావని తెలిపారు.

ఫరల పెరుగుదల

జనతా వ్రభుత్వం అధికారంలోకి వచ్చిన నప్పటినుండి వివిధ సరుకుల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయనటం శ్రీ చరణ్ సింగ్ అంగీకరించలేదు. 1971-72 లో ధరల పెరుగుదల నిష్పత్తి యిప్పటికన్నా ఎక్కువగా ఉందన్నారు.

అలాగే శాంతి, భద్రతల పరిస్థితుల క్షీణించిందనటంలో కూడా తాను ఏకీభవించ లేనని తెలిపారు.

అయితే పోలీసులు మరింత గట్టిగాను, శక్తివంతం గాను వ్యవహరించవచ్చునన్నారు.

సంజయ్‌గాంధిపై కొల్చులను సంబంధించిన ఒకటి కాల్చులపై విచారణ పూర్తి అయిందని త్వరలోనే చర్య తీసుకోవడం జరగుతుందని మరో వ్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఉత్తర ప్రాంతవిడికపై ఉత్తరప్రదేశ్‌కు కేంద్ర సహాయం చేయాలనే డిమాండ్ అభిప్రాయంలో తాను వున్నానన్నారు ఉత్తర ప్రదేశ్ కు కావలసినంత కేంద్ర సహాయం రాలేదని తాను విన్నానని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

కాంగ్రెసువాదుల హింసాయుత వైఖరి

శ్రీమతి గాంధీ అరెస్టు అనంతరం కాంగ్రెసువాదులు హింసాయుత వైఖరిని చేపట్టారని గందరగోళం, అరాజకం సృష్టించేందుకు వ్రయత్నిస్తున్నారని అన్నారు.

వీధులలోకి రావలసిందిగా కాంగ్రెస నాయకులు కార్యకర్తలను కోరారని, వారు వ్రదర్శనలు జరుపుతున్న తీరు, షాపులు, దిష్టిబొమ్మల దగ్ధం చేయటం కూడా వారు ఏమిచేయాలను కుంటున్నారనే విషయాన్ని తెలియ చేస్తుందన్నారు.

వ్రజాస్వామ్యాన్ని కాపాడేందుకుకొంత మూల్యాన్ని చెల్లించాలి.

"దానిని మేము చెల్లిస్తున్నాం"అని ఆయన వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ కె.డి. మాలవీయా పోటీ

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కాంగ్రెసుపార్టీ అధ్యక్ష పదవికి రానున్న ఎన్నికలలో తాను పోటీ చేస్తానని మాజీ కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవీయా పునరుద్ఘాటించారు.

పార్టీలో అంతరంగిక వ్రజాస్వామ్యం నెమ్మదిగా పుంజుకుంటున్నదనీ, పార్టీని అన్ని స్థాయిల్లో పటిష్టవంత మొనర్చడానికి కృషి అవసరమని విన్న ఇక్కడ వత్రికాగోష్ఠిలో చెప్పారు.

ఎమర్జెన్సీకి సంబంధించిన కొన్ని అంశాలను సమర్థిస్తూ, కార్మికులలో ముఖ్యంగా రైల్వేలలో సాదించబడిన క్రమశిక్షణకు రాను రాను గండి పడుతున్నదని చెప్పారు. ఇప్పుడు రైతు ఆవశ్యంగా నడుస్తున్నాయని, అనేక పరిశ్రమల్లో ఉత్పత్తి స్థంభించిపోయిందని శ్రీ మాలవీయా చెప్పారు.

ఎమర్జెన్సీ కాలంలో తీసుకోబడిన మరికొన్ని నిర్ణయాలు ఉదాహరణకు వ్రతిరేకపై ఆంక్షలవంటివి చెడ్డవని, వాటివితాను ఆనాడే వ్యతిరేకించానని ఆయన తెలిపారు. అయితే ఆ దోషాన్ని యితర నాయకులతో తానూ పంచుకుంటున్నానన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ అరెస్టు అనంతరం ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెసు కార్యకర్తలపై దమనకాండకు వ్రభుత్వం దిగిందని ఆయన ఫిర్యాదుచేశారు. అనేక నగరాలలో అరెస్టుల సంఖ్యను ఆయన వెల్లడించారు.

జనతా వ్రభుత్వంలో మంత్రుల వ్రకటనల్లో ఏకీభావం లేకపోవడాన్ని శ్రీమాలవీయా ఎత్తిచూపారు. ఆర్థిక విధానాలతో సంబంధం లేని హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్, తన స్వంతాధ్యతను విస్మరించి తెగ మాట్లాడుతున్నారని అన్నారు. వరితం ఏమిటంటే శాంతి,భద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదన్నారు.

జవహర్‌లాల్‌నెహ్రూ,వి.కె కృష్ణమీనన్ రూపొందించిన ఆర్థిక విధానానికి వ్రభుత్వం ఇవ్వబడుతున్న కొత్త అర్థాన్ని వ్రస్తావిస్తూ శ్రీ మాలవీయా, కార్టర్ ధారన్ పర్యటనకు తాను వ్యతిరేకం కాదని, కాకుంటే, కార్టర్ ధారన్ పర్యటన వ్రకటనసమయంలో విడుదల చేసిన వ్రకటనలో అమెరికా వ్రభుత్వాన్ని కొనియాడిన పద్ధతిని వ్యతిరేకిస్తున్నానని, విరిసిస్తున్నానని చెప్పారు.

"పే కమిషనరుగా చీఫ్ శక్రటరీ నియామకం క్రమబద్ధం కాదు"

పేకమిషన్ నియామక నిర్ణయంపై శ్రీ కె. యల్. మహేంద్ర విమర్శ

హైదరాబాద్, అక్టోబరు 8

పే కమిషన్‌ను నియమించేందుకు వ్రభుత్వం చేసిన నిర్ణయం హర్షణీయమైనదైనా, పే కమిషనరుగా చీఫ్ శెక్రటరీని నియమించడం క్రమబద్ధంకాదు. కమిషన్ స్వతంత్ర అధికార సంస్థగా వుండాలి. కమిషన్ సిఫారుసులపై వ్రభుత్వం, ఉద్యోగుల సంఘాల వ్రతినిధులు సంవ్రతింపులు జరిపి, ఒక అభిప్రాయానికి రావలసి వుంటుంది.

దీనికి వ్రత్యామ్నాయంగా త్రైపాక్షిక సంవ్రతింపులు జరుగుతాయని, ఆ సంవ్రతింపులలో చీఫ్ శక్రటరీ వ్రభుత్వానికి వ్రాతినిధ్యం వహిస్తా"రని ఆంధ్రవ్రదేశ్ వ్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. యల్. మహేంద్ర, ఎం. ఎల్. సి. ఒక వ్రకటనలో తెలియచేశారు.

వ్రతిపాదించ బడిన పరిశీలనాంశాల విషయము వ్రస్తావించి, యింతవరకు ఏ కమిషన్ కావచేసిన వైపుణ్యం, లేక వ్రమాణమాదాలు, ఎవిం ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణ వగైరా సమస్యలలోకి పోనే లేదని అన్నారు. 1947లో పాత విధాన వ్రభుత్వం మాత్రమే సాంకేతిక వేతన సంగ్రహాన్ని నియమించిందని ఆయన గుర్తు చేశారు.

వైద్య, ఆరోగ్యాలు, వ్రదుశ్శుద్ధి ఎండింగ్ వ్రెసెలు, పి.డబ్ల్యు.డి శాఖలలో పనిచేసే ఉద్యోగుల వీక్షణాంగా వ్యత్యాసాలతో బాధపడుతున్న వి తెలిపారు 1958 నుండి పరిశీలించకుండా విడిచిపెట్టబడి వున్న వ్యత్యాసాల సమస్యను వ్రతిపాదించబడిన కమిషన్ పరిశీలించాలని శ్రీ మహేంద్ర డిమాండ్ చేశారు.

వర్కర్జార్జిడు, కంటింజెన్సీ వర్గతులు కొనసాగించేసు వ్రస్తావించి, యీ వర్గతులన్నీ కాలం చెల్లిపోయిన ఉద్యోగనియామక వద్ధతులనీ, అందుచేత యీ వద్ధతులను రద్దు చెయ్యాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

వ్రాథమిక విజ్ఞాపనలను, ఏ సి ఎ విజ్ఞాపనలను సవరించే అంశాన్ని కమిషన్ పరిశీలించి, వాటిని పూర్తిగా పునర్వ్యవస్థీకరించవలసినఆవశ్యకతకలదని తెలిపారు.

కేంద్ర వ్రభుత్వం చేసినట్లుగానే, జీవన వ్యయం పెరుగుదల దృష్ట్యా, పెంచవలసిన కరువు భత్యం అనవు రేట్లను వ్రభుత్వం వ్రకటించాలని శ్రీ మహేంద్ర డిమాండ్ చేశారు.

లారీల పర్మిట్ల కోటా పెంపు

హైదరాబాద్ అక్టోబరు 8

ఆంధ్రవ్రదేశ్, తమిళనాడుల మధ్య జరిగిన అంతరాష్ట్ర ఒప్పందం సమీక్షించి ఈ నెల 1 నుండి లారీల పర్మిట్ల కోటా 3500 నుండి 4 వేలకు పెంపు చేయబడింది

ఒప్పందం వ్రకారం పర్మిట్లపై రెండు రాష్ట్రాలు సంతకాలు చేస్తాయి.

కాంగ్రెస్ యువకులపై బాష్పవాయువు

ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం వద్ద

న్యూఢిల్లీ, అక్టోబరు 8

పోలీసు వలయాలను చేధించి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం గేటువైపు సాగిన 200 మంది కాంగ్రెస్ యూత్‌ఫోరం కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు.

న్యూఢిల్లీ జిల్లా అంతటా అమలులో వున్న విపరీత ఉత్తర్వులను ధిక్కరించినందుకు అందుకు 90 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.

గత మంగళవారం శ్రీమతి ఇందిరా గాంధిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచిన సమయంలో కోర్టువెలువల కాంగ్రెస్ వ్రదర్శనను ఢిల్లీ పోలీసులు నిరోధించి వ్రహారం చేసిందని ఆరోపిస్తూ యూత్ పోరం కార్యకర్తలు పోరం వ్రధాన కార్యదర్శి శ్రీ అలిక్ మోహన్ నాయకత్వాన నిరసన తెలియజేసిన సందర్భంగా ఈ అరెస్టులు జరిగాయి

'దూరదర్శన్' 'ఆకాశవాణి' పక్షపాతధోరణికి వ్యతిరేకంగా నినాదాలిస్తూ రవీంద్ర మార్గ్ నుండి ప్రారంభమైన యూత్‌ఫోరం కార్యకర్తల నిరసన ప్రదర్శనను పోలీసులు మధ్యలో నిలిపివేశారు. ప్రవేశ నిషిద్ధప్రాంతమయిన ఆకాశవాణి అవరణలో ప్రవేశించకుండా నిరోధించేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఆకాశవాణి, దూరదర్శన్ స్టేషన్ డైరెక్టరీకు సమర్పించదలచిన మెమొరాండంలో ఆకాశవాణి టెలివిజన్‌లు వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని యూత్ ఫోరం నిరసన తెలిపింది కాని ఈ మెమొరాండాన్ని స్టేషన్ డైరెక్టర్‌కు సమర్పించ లేక పోయారు.

రాజధానిలో ఢిల్లి మెయిన్ న్యూఢిల్లీ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌వద్ద 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాడం ఈ ఉత్తర్వులు గత రాత్రినుండి వారంరోజులవరకూ అమలులో వుంటాయని అధికారులు తెలిపారు.

పారిజాత పుష్పాల లాంటి రుణాలు!

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబర్ 8

బలహీన వర్గాల వారికి అందజేస్తున్న రుణాలు పారిజాత పుష్పాల లాంటివి కాకూడదని రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ నేడిక్కడ కోరారు.

అవసరమున్న, లేక పోయినా పారిజాతం చెట్టుపత్రాలు పెరటిలోనాటబడిందని, పుష్పాలు మాత్రం రుక్మిణి పెరటిలో పడేవని అన్నారు. రుణాలు కూడా యిదే రీతిలో వుండకూడదన్నారు.

1980 నాటికి ఖమ్మంజిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగర్ నీరు

—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

మదిర, అక్టోబరు 8

1980 నాటికి ఖమ్మం జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగర్ నీరు సరఫరా అవుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడించారు.

మదిర బూలూరు తల్లాడ గ్రామంలో నాగార్జున గ్రామీణ స్కీంలకు 60వ గ్రాండ్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

జిల్లాలో పంటలు దెబ్బతిన్నాయని, నాగార్జునసాగర్ జలాలు వచ్చే వరకు జిల్లాకు అందజేయాలని, ఈ ఏడాది జిల్లాలో సాగర్ కాల్వల నిర్మాణం రు. 20 కోట్లు, వచ్చే సంవత్సరం రు. 30 కోట్లు అప్పు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీమతి గాంధీ ప్రధానిగా వున్న కాలంలో గ్రామీణ పేదలకోసం మొత్తం 40 గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు చేయాలని ఆదేశించారని, అప్పుడు ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ మొరార్జీ దానికి వ్యతిరేకించారని ఆయన చెప్పారు.

రెబ్బవరంలో చర్చిర మిల్లు

రెబ్బవరం గ్రామంలో విశాఖ మార్కె

మన రాజకీయాలు

హడావుడి వ్యవహారంగా సాగిన శ్రీమతి గాంధీ అరెస్టు: కోరితెచ్చుకున్న జనతాపార్టీ సంకట పరిస్థితి

శ్రీమతి ఇందిరాగాంధీ అరెస్టు, విడుదల, దాని తర్వాత జరుగుతున్న పరిణామాలతో ఈ వారం దేశ రాజకీయాలు సంక్లిష్టాత్మకంగా తయారైనాయి. అత్యవసర పరిస్థితికాలంలో జరిగిన అత్యాచారాలపై 'షా కమిషన్' ఉన్నతస్థాయి దర్యాప్తు ఒకవారం కొనసాగిందో లేదో యిది జరిగింది. ఇందులో ఆనాటి కొన్ని ఉన్నతాధికారుల వియోగకాలు, వ్యక్తి ప్రతిష్ఠ పెంపుదలకు ప్రభుత్వ ప్రచార సాధనాలను దుర్వినియోగం అయిన తీరు యితర లాబాదేవీలపై శ్రీమతి గాంధీ వ్యవహరించిన పద్ధతులపై ఆమె మాజీ సహచర మంత్రులు కొందరు, యితరులు యిచ్చిన వాఙ్మూలాలలో ప్రజాస్వామ్య విహిత సాంప్రదాయాలను, ప్రమాణాలనుకాలదన్ని ప్రభుత్వం విరళంకంగా తీసుకొన్న నిర్ణయాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. రాజకీయ శక్తితో, యితర కారణాలను పురస్కరించుకుని ఎలాంటి ఆధారాలులేకుండానే ప్రతిపక్ష వర్గాలపైనా, ట్రేడ్ యూనియన్ నాయకులపైనా నాన్.యి.ఎ. (కేంద్రదర్యాప్తు విభాగం) సాగించినదాడులు పాశవిక ప్రయోగాల స్వభావం, కర్కశత్వం నగ్నంగా వెల్లడి అయింది. ఎమర్జెన్సీ అత్యాచారాలపై వచ్చిన అనేక ఫిర్యాదులను పరిశీలించి వాస్తవాల నిజనిర్ధారణకై ఉద్దేశించబడిన ఈ కమిషన్ నివి పూర్తియిన తర్వాత ఇవన్నీ ప్రజల దృష్టికి వస్తాయి. ఇవన్నీ ఆనాటి పరిస్థితి కారణంగా జరిగినవే కనుక ప్రజల ఆగ్రహానికి గురికావలసిన బాధ్యులైన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరిగితే పరిస్థితులు భిన్నంగా వుండేవి. అయితే ప్రభుత్వం వ్యాయశాస్త్ర సూక్ష్మాంశాలపై భరోసాతో అనితి ఆరోపణలపై శ్రీమతి గాంధీ అరెస్టుకు నిర్ణయం తీసుకుంది.

షా కమిషన్ పరిధిపై ప్రభుత్వ అవగాహన

అత్యవసర పరిస్థితి కాలంలో అధికార దుర్వినియోగం విగైన అక్రమాలపై ప్రస్తుత పరిధిలో షా కమిషన్ దర్యాప్తు జరుపుతున్నది. కాగా నిర్దిష్టంగా ఆ పరిధిలోకి కాని కేసుల విషయంలో అనితికి సంబంధించినవి కాని, మరొకటి కాని అదిచ్చిన సమాచారాలు, సమాచారం ప్రభుత్వం వద్ద వుంటే, ఆయా వ్యక్తుల పేరుకు తగ్గ తీసుకోడానికి షా కమిషన్ తన పని పూర్తి చేయాల్సిన్న ది అత్యవసరం కాకూడదని కేంద్ర ప్రభుత్వం వాదంగా వుంది. పరిమితార్థంలో యిది పర్యవసానే కాని అధికారి శ్రీమతి గాంధీని ఏ ఆరోపణల క్రింద అయితే వాటికి సంబంధించిన చట్టాల మేరకు అరెస్టు చేయాలం అని గాందో అందుకు అవసరమైన రీతిని తను సమాధారం సేకరించి ప్రాథమిక సాక్ష్యాధారాలను ప్రభుత్వం సందేహాతీతంగా వ్యవస్థాపం ముందుంచగలిగిందా? అస్థితి వుంటే శ్రీమతిగాంధీని విడుదల చేయవలసిన్న మార్గంలేదనిపిలిపేక్షిస్టేట్ కు సంబంధ పరిస్థితి ఎదుర్కోవడానికి ఈ దృష్టి నుండి చూసినపుడే శ్రీమతి ఇందిరాగాంధీ అరెస్టుకు సంబంధించి ప్రభుత్వం తొందరపాటుతో, ఆలోచించిగా వ్యవహరించిందని రాజకీయంగా జనతాపార్టీ వ్యతిరేకం కావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. శ్రీమతి గాంధీని విడుదలచేయడానికి, అందుకు మేజిస్ట్రేట్ వ్యక్తం చేసిన అభిప్రాయాలపైనా న్యాయశాస్త్రరీత్యా బాధ్యతా నైపుణ్యాల గురించిన సిద్ధాంతం ప్రస్తుతం హైకోర్టు ముందు అప్పీలులో వుంది దాని పరిణామం ఎమైనా మేజిస్ట్రేట్ ఆర్డు వల్ల జనతాపార్టీ ప్రభుత్వానికి ఏర్పడిన రాజకీయ అనుభూతి పరిస్థితి. శ్రీమతి గాంధీకి లభించిన రాజకీయ చారవ, అవకాశంమటుకు రద్దు కాబోదం లేదు.

కోర్టు తీర్పులు: రాజకీయాలు

ఈ విషయంలో ఎమర్జన్సీ కాలంలో శ్రీమతి గాంధీ ప్రభుత్వం తీసుకున్న ఒక్క చర్యను పరిశీలిస్తే దాలు రాజకీయంగా ఎదురయ్యే పరిస్థితికి కేవలం కోర్టు తీర్పులు ఎలా పరిష్కారంకావో అర్థమవుతుంది. ఆ కాలంలో పదహారు మంది హైకోర్టుజడ్జీలను బదిలీ చేస్తూ ప్రభుత్వం తీసుకొన్న చర్య పెద్ద రాజకీయ సమస్యలు కూర్చుంది. న్యాయస్థానం న్యాయమూర్తుల స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగిందే చర్యగా దానిపై విమర్శలు విస్తృతంగా చెలరేగాయి. ఎన్నికల్లో జనతాపార్టీ దాన్ని పూర్తిగా వినియోగించుకొని రాజకీయంగా ఎంతో కొంత లాభం పొందింది. ఆ మేరకు అప్పటి అధికార పక్షం అయిన కాంగ్రెస్ పార్టీ నష్టపోయింది. గుజరాత్ హైకోర్టుకు చెందిన ఒక న్యాయమూర్తి (శ్రీ సేథీ) ఈ విషయమై ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన దరఖాస్తుపై అప్పీలు సుప్రీం కోర్టువరకు వెళ్ళింది. ఈ కేసులో యిచ్చిన తీర్పు సుప్రీంకోర్టు తీర్పు వెల్లడి అయింది. అప్పీలు విచారించిన బెంచిలో ఐదుగురు న్యాయమూర్తులు, హైకోర్టు జడ్జీలను ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి బదిలీ చేయడానికి ప్రభుత్వానికి అధికారం వుండాలన్న దానిపై ఏకాభిప్రాయం ప్రకటించారు కాగా యీ బదిలీ చేసేటప్పుడు ఆయా జడ్జీలను సంప్రదించి అంగీకారం పొందాలని యిద్దరు అభిప్రాయ పడగా మిగతా ముగ్గురు ప్రభుత్వానికిఅధికారాలు వినియోగంలో యిది మరుకు కాకూడదని పేర్కొన్నారు. ఏకా వాదా ఆనాటిప్రభుత్వం చర్యను సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమూ, చట్టవిరుద్ధమూ అని కొట్టివేయక పోయినా ఆ తీర్పు పరిశీలను పొందడానికి అది తిరిగి అధికారంలోకి రావడానికి వీలులేక పోయింది. ఏమైనా కొన్ని సమస్యలు రాజకీయ స్వభావం తీసుకొన్నప్పుడు దానివల్ల ఎదురయ్యే పరిస్థితికి కేవలం కోర్టు లాబాదేవీలు పరిష్కారం కావన్న వాస్తవం దీనివల్ల నిర్ధారణ అవుతుంది. ప్రస్తుతం జనతాపార్టీ ప్రభుత్వముకూడా అత్యవసర పరిస్థితి అత్యాచారాలకు మాజీ అధికారపార్టీ నాయకులపై అనితిఆరోపణలకు సంబంధించి వ్యవహరించేటప్పుడు ఈ విషయం గుర్తుంచు కోవడం అవసరం.

స్వయంకృతాపరాధం!

ఈ వ్యవహారంలో న్యాయం చట్టం, కోర్టు అధికారాలు వగైరా విషయాలేలా వున్నా రాజకీయ పరంగా చూస్తే జనతాపార్టీలోని వివిధ విభాగాల మధ్య సమన్వయం కొరవడిన స్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. శ్రీమతి గాంధీని అరెస్టుచేస్తే నిర్దిష్ట ఆరోపణలపై చట్టాల మేరకే చేస్తామని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి పదే పదే చెబుతూ వచ్చారు ప్రాథమిక సాక్ష్యాధారాలపైనే అవి జరుగుతుంనీ కూడా నొక్కి చెబుతూ వచ్చారు. ఇన్నాళ్లే ఆరోపణలైతే శ్రీమతి గాంధీ అమె పనిచేయడం కొందరి అరెస్టుకు దారి తీయాయా వాటిపైనా, వాటికి సంబంధించి లభ్యమైన సాక్ష్యాధారాలపైనా, వాటి ఆధారంతో ఎప్పుడు అరెస్టు చేయాలన్న నిర్ణయంపైనా ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో తగ్గి తగ్గి పరిశీలించిందా? అన్నది చర్చనీయాంశంగానే వుంది. ఇదంతా మంత్రిమండలి ఏకాభిప్రాయంపైనే జరిగిన వ్యవహారమని ఒకటికి రెండుసార్లు శ్రీ రాజ్‌నారాయణ్ వంటి వారు విడివిడిగా దిల్లీలుగడ్డి రెట్టిస్తున్నా, ఈ విషయంలో సందేహాలు నివృత్తి కాని పరిస్థితి నెలకొని వుంది. ఈ వ్యవహారమంతా సరిగా జరగలేదని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీవాజ్‌పాయ్ కాలిఫోర్నియా న్యూయార్క్ టైమ్స్ పత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించిన అభిప్రాయం సమ, ఈ ఇబ్బందులకు బాధ్యులైన సీ.బి.ఐ అధికార్లపై దర్యాప్తుజరపాలని మాజీ కేంద్రమంత్రి జనతాపార్టీ నాయకుడు శ్రీ గురుపాదస్వామి ఆగ్రహం వెలిబుచ్చడమేమీ పై సందేహాలనూ మరింత అధికం చేసినవనే వున్నాయి పైగా శ్రీమతి గాంధిపై పెట్టిన కేసులు నిరూపితమైతే రాజీనామా చేస్తారా అని హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రశ్నించగా (మంగళవారం ఉదయం ఆయన పత్రికా గోష్ఠి ముగిసిన కొద్దిసేపటికి శ్రీమతి గాంధీని విడుదలచేస్తూ మే జిస్ట్రేట్ ఉత్తర్వు యిచ్చారు) ప్రభుత్వం ఎన్నో కేసులు పెడుతుందనీ, పోయిన ప్రతి కేసులూ రాజీనామా హామీకాదనిచెప్పిన సమాధానమూగామవిందదగింది. చట్టాలు, అని విర్దేశించే ప్రమాణాలను పాటించకుండా హడావుడిగా వ్యవహరించినందువల్ల తెచ్చి పెట్టుకున్న స్థితి ఇది తప్ప వేరుకాదు. జనతాప్రభుత్వ భాధ్యుల ఈ స్వయం కృతాపరాధంవల్ల ఏర్పడిన పరిస్థితిని రాజకీయ ప్రయోజనాలకు శ్రీమతి గాంధీ వినియోగించు కోటంలో అసహజమూ, ఆశ్చర్యమూలేదు అందుకు భిన్నంగా ఆమె వ్యవహరిస్తుందని ప్రభుత్వం ఎందుకు ఆశపెట్టుకున్నది అన్నదే ఆశ్చర్యం

రాజకీయసవాల్‌ను గుర్తించని జనతా రాజకీయాలు

తనను ఏదో కల్పితమైన, నిరాధారమైన ఆరోపణలపై అరెస్టుచేయనున్నారని శ్రీమతి ఇందిరాగాంధీ యిచ్చిన చెప్తున్న ప్రసంగాల సారాంశం ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి జనతాపార్టీ యిలాంటి దేదో చేస్తుందన్న ప్రచారం విషయంలో మా అపేక్ష తొలగ అయింది. ప్రచారం చేసినట్లు చేసినా అది నమ్మదానికి ప్రజలకు ఏదో కొంత అవకాశ ముండాలికదా? ఈ హడావుడి అరెస్టు పథన అందుకు అస్కారం కలిగించడం లేదా అన్నది జనతాపార్టీ పరిశీలించాలి. తమ హయాంలో సీ.బి.ఐ. పోలీసులు ఎంతటి వినయ విధేయతలతో మాజీ ప్రధాని వల్ల వ్యవహరించింది, మేజిస్ట్రేట్‌తో సహా న్యాయమూర్తులు ఎంత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారన్న సుదీర్ఘ వివరణలు శ్రీమతి గాంధీ చెప్తున్న రాజకీయ సవాల్‌కు ఎదుర్కొనడానికి సరిపోవు ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో ప్రధాని శ్రీ దేశాయ్ మార్చి ఎన్నికలనాటికి, తర్వాత జూన్ ఎన్నికల నాటికీ ఓటర్లలో తమ వల్ల మెజార్టీలో తగ్గుదల వ్యక్తమైందని చెప్పిన విషయం ఏమిటెలియచేస్తుంది? అసరిస్థితి కూడా శ్రీమతి గాంధీ తిరిగి రాజకీయాల్లో ఎక్కాలిందడానికి మొదటి కారణం? ఇటీవల అమె ఉత్తర ప్రదేశ్‌లో పర్యటించినపుడు వచ్చిన జన సమూహం ఏదో ఉత్సుకతో ఆమెను చూడటానికి వచ్చారని త్రోసిపుచ్చడం పరిస్థితి వల్ల వాస్తవమైన అందనాయం? ఆర్థిక విధానాలలోనూ, జాతీయామోద విధాన విషయంలోనూ జనతా ప్రభుత్వం ప్రజల, దేశప్రయోజనాలకు విరుద్ధంగా మార్పులు తలపెట్టుతున్నట్లు కొందరిలో నిర్దిష్ట, మరి కొందరిలో వివరన ఈ పరిస్థితికి దారి తీయలేదా? ఇవేవీ కాకుండా కేవలం శ్రీమతి గాంధీ వ్యతిరేక కేంద్రంగా కొనసాగిస్తున్న జనతా రాజకీయాలు ఇందుకు పరిష్కారం చూపెడతాయా? వీటికి సంబంధించి అధికార పార్టీ పైపర్యాయే శ్రీమతి గాంధీకి పెద్దపట్టుబడిగా వుంది. అత్యవసర పరిస్థితి నాటి ప్రజాతంత్ర విరుద్ధ సాంప్రదాయాలకు, అప్పుడేర్పడిన 'కాకస్' వల్ల వివరన వ్యక్తం చేస్తున్న కాంగ్రెసు వాదులను శ్రీమతి గాంధీ వెనుక సమీకరించే కృషిలో జనతాపార్టీ అమోఘంగానే దృష్టిలో వుంది. కనీసం జాతీయ శ్రీమతి గాంధీ అరెస్టు, విడుదల అనంతరపరిణామాలు పక్కని విదర్శనం.

—సి. రా.

సోవియట్ నూతన రాజ్యాంగం ఆమోదం

మాస్కో, అక్టోబర్ 7

కమ్యూనిజం వైపు పురోగమన దశలో సాధించిన పురోగతికి సూచికగా నిలిచే నూతన రాజ్యాంగాన్ని సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ నేడు ఆమోదించింది.

మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని ప్రజలందరి యొక్క రాజ్యాంగ ప్రకటించే యీ నూతన రాజ్యాంగం దేశంయొక్క ప్రాథమిక వస్తువుగా వుంటుంది.

సోవియట్ పార్లమెంట్‌యొక్క యూనియనసభ, జాతుల సభల సంయుక్త సమావేశం ప్రతినిధుల సుదీర్ఘ హర్షధ్వానాల మధ్య నూతన రాజ్యాంగాన్ని ఆమోదించింది అక్టోబరు 7 వ తేదీ రాజ్యాంగ దినంగా, జాతీయ శెలవుగా వుంటుంది.

నూతన రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన ప్రథమ ఉపాధ్యక్ష పదవికి వానిని కుజ్నెట్సోవ్‌ను సుప్రీం సోవియట్ ఎన్నుకున్నది.

ప్రథమ డిప్యూటీ విదేశాంగ మంత్రి అయిన కుజ్నెట్సోవ్ (76) యీ వారం ప్రారంభంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరోకు ప్రత్యామ్నాయ సభ్యుడుగా ఎన్నికయ్యారు

దేశ, అంతర్జాతీయ వ్యవహారాలలో కుజ్నెట్సోవ్ కున్న అపార అనుభవం దృష్ట్యా ఆయన పేరును ప్రతిపాదిస్తున్నట్లు సోవియట్ కమ్యూనిస్టుపార్టి సెంట్రల్ కమిటీ తరపున పోలిట్ బ్యూరో సభ్యులు పార్టి కార్యదర్శి అయిన బ్రెజ్నెవ్ ప్రకటించారు.

పారిశ్రామిక రంగంలో అపార అనుభవంగల కుజ్నెట్సోవ్ చైనా, ఇతర రాజ్యవిమితిలో రాయబారిగాను, సంస్థ దిపుల కర్తగాను పని చేశారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటం సమయంలో 1971లో ఆయన భారతదేశంలో పర్యటించారు.

సుప్రీం సోవియట్ ముగింపు సమావేశంలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అయిన లియోనిడ్ బ్రెజ్నెవ్ ప్రసంగిస్తూ "రాజ్యాంగం ఆమోదంతో కమ్యూనిజం వైపు, అత్యున్నత సోషలిస్టు సమాజ నిర్మాణం వైపు మనం సాధించిన పురోగతికి నూతన చారిత్రక పరిమాణాన్ని రాజ్యాంగ బద్ధంగా ఏర్పరిచింది" అని ప్రకటించారు.

"ఈరోజు లెనినిస్టు సూత్రాల విజయమైన విజయానికి ప్రతీకగా ప్రజల మనస్సుల్లో నిలిచిపోతుంది"

కమ్యూనిజం సభలో మన సమాజం మరింతగా పురోగమించే కొలది నూతన రాజ్యాంగం ప్రతిబింబించే సోషలిస్టు ప్రజాస్వామ్యం అపారమైన క్రియాశీల అవకాశాలు ప్రజాధికారం, ప్రజల కొరకు విర్దేశించిన అధికారం) మరింతగా బహిర్గతమవుతాయని బ్రెజ్నెవ్ పేర్కొన్నారు.

అందుకు ముందు తుది రూపంలో రాజ్యాంగాన్ని ప్రతిపాదిస్తూ కొన్ని సవరణలను ఎడిటింగ్ కమిషన్ అంగీకరించిందని తెలిపారు. ఈ సవరణలలో ఒక దానిని వ్యోమగామి శ్రీమతివాలెంతినా వికోలామెనా తెరెష్కోవా ప్రతిపాదించారు. చిన్నపిల్లల సంఖ్యపై ఆధారపడి పని చేసే తల్లుల పని కాలాన్ని క్రమేణా తగ్గించాలని యీ సవరణలో సూచించడం జరిగింది

రష్యాలో అక్టోబరు విప్లవం విజయవంతమైన తర్వాత 1918 లో మొదట రాజ్యాంగాన్ని ప్రకటించారు.

తర్వాత మరొకటి పాలన క్రింద యిప్పటి దివిల్లీకిలు కూడా చేరి రివిసిక్రం యూనియన్‌గా సోవియట్ యూనియన్ ఏర్పడిన అనంతరం 1924లో రెండవ రాజ్యాంగాన్ని ఆమోదించారు.

1936 లో సోషలిజం విజయాన్ని సాధించిన తర్వాత స్టాలిన్ కాలంలో మూడవ రాజ్యాంగం ఆమోదించడం జరిగింది.

పూర్వపు రాజ్యాంగాలలోగల శ్రామిక నియంతృత్వం అనే సిద్ధాంతం అనగా హన స్థానే నూతన రాజ్యాంగంలో మొత్తం ప్రజలందరి రాజ్యం అనే సూత్రాన్ని ప్రవేశపెట్టారు. ప్రజల హక్కులు, విదేశాంగ విధానంపై యీ రాజ్యాంగంలో కొత్త అధ్యాయాలను చేర్చడం జరిగింది.

నది సంవత్సరాల పరిశీలనం రూపొందించిన నూతన రాజ్యాంగంపై నాలుగు నెలలపాటు దేశవ్యాపితంగా చర్చ జరిగింది.

ఈ చర్చ సందర్భంగా అనేక సవరణలను ప్రజలు చేశారు వీటిలో కొన్నింటిని రాజ్యాంగంలో పొందుపరిచారు

నూతన రాజ్యాంగం అమలులోకి రాకముందు రూపొందించిన జాతీయ సభ్యత్వాన్ని రాజ్యాంగంలోని నిబంధనలతో వైరుధ్యం లేనట్లయితే చెల్లుబడి అవుతాయి రాజ్యాంగ పాలనకి అనుగుణంగా మరికొన్ని కొత్త చట్టాలు చేసే అధికారాన్ని సుప్రీం సోవియట్ ప్రెసీడియం, మంత్రి మండలికి యివ్వటం జరిగింది

ముసాయిదా రాజ్యాంగంపై చర్చ సందర్భంగా వాదులు చేసిన ప్రతిపాదనలు, సూచనలను పరిశీలించి, వాటి సాధనకు చర్య తీసుకునే అధికారాన్ని సోవియట్‌లు, మంత్రిత్వశాఖలు యితర ప్రజా సంఘాలకు సుప్రీం సోవియట్ యిచ్చింది.

గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ కంచిక చర్లలో హరిజన హాస్టల్‌ను సందర్శించిన దృశ్యం

ఎదవారికి ధనికులు సాయం చేయాలని గవర్నరు విజ్ఞప్తి

చినఓగిరాల సభలో

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 7

ఆర్థికంగా ఉన్నతులైన వారు పేదవారికి సహాయ పడాలని ఆంధ్రప్రదేశ్ గవర్నరు, శ్రీమతి శారదాముఖర్జీ నేడు విజ్ఞప్తి చేశారు.

చిన ఓగిరాలలో గాంధి జయంతి వారోత్సవ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సభలో ఆమె ప్రసంగిస్తూ నేడు ప్రభుత్వ కార్యక్రమాలన్ని ప్రజలకు అందకపోవడం వారి అభివృద్ధి సాధ్యంకాదన్నారు. కారణాలు ఏవైనా పేద, దళిత తేడాలు ఏర్పడ్డాయని యీ అంతరాలు తొలగి పోవాలని ఆమె కోరారు.

సర్వోదయ నాయకులు శ్రీ ప్రభాకర్‌జీ ఈ సభకు అధ్యక్షత వహించారు. మద్య నిషేధం అమలుకు, అస్పృశ్యతా నిర్మూలనకు అహింసాయుత ఆందోళనను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ యం.వి. కృష్ణారావు ప్రసంగిస్తూ హరిజనులపై అత్యాచారం జరిపే ప్రయత్నం జరిగితే ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి పూర్తి రక్షణ కల్పించగలదని హామీ యిచ్చారు పేదవారికి దనికులు ఉదారంగా సాయం చేయాలని కోరారు. వర్గభేదాలు పెరిగితే అశాంతి అనివార్యం పెరుగుతాయనీ, అనిఉన్నవారికే ప్రమాదమని అన్నారు. శ్రీ ఉప్పుకూరి నరసింహారావు స్వాగతం చెప్పారు.

మిగులుభూమి

భూసంస్కరణల చట్టం క్రింద ఎరు ఎకరాలను 23 మందికి గవర్నరు పంపిణీ చేశారు. 280 మందికి యితర్థలాల పట్టాలను అందజేశారు. మిగులుభూమి పట్టా పొందిన వారిలో మద్దుల సుబ్బారావు భార్య శ్రీమతి నాగరత్నమ్మ వున్నారు.

గవర్నరు 28 మందికి ఆంధ్రబ్యాంక్ ద్వారా అందించిన రు. 36 వేల రుణాలను పంపిణీ చేశారు. హరిజనవాడ వద్ద నిర్మించబడుతున్న పంచాయితీ సమితి ప్రాథమిక పాఠశాల భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు.

హోమియోపతి అభివృద్ధికి ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సాహం

న్యూఢిల్లి, అక్టోబర్ 7

హోమియోపతి అభివృద్ధికి ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సాహం ఇస్తున్నదని, దేశంలో వున్న అన్ని రకాల వైద్య పద్ధతులను ఒకే గొడుగుకి తేవడానికి చర్యలు తీసుకోబడుతున్నవి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్ నారాయణ్ నేడిక్కడ విలేకరులకు తెలిపారు.

ఇక్కడ జరిగే 32 వ అంతర్జాతీయ హోమియోపతి మహాసభ సందర్భంగా పోస్టేజిస్టాంపును విడుదలచేస్తూ యిటీవల హోమియోపతి మందుల రంగం పెరుగుదలకు అవకాశం వెద్యులకు మారిగానే హోమియోపతి వైద్యులు రోగుల మండి ఎక్కువ ఫీజులు వసూలు చేయడం వల్ల అయిన వివరాలు వ్యక్తం చేశారు.

జర్మనీకి చెందిన హోమియోపతి వైద్య వ్యవస్థానాకులు హానిమన్ చిత్రంగల ఈ పోస్టేజిస్టాంపు రు 2 ల విలువగలిగి వుంది.

మణుగూరువద్ద మరో సూపర్ థర్మల్ కేంద్రం

కొత్తగూడెం, అక్టోబరు 8

అరవ ప్రణాళిక కాలంలో రాష్ట్ర రంగంలోనే జమ్మిజిల్లా మణుగూరు బొగ్గుగనుల వద్ద సూపర్ థర్మల్ స్టేషన్‌ను నెలకొల్పడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడ కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌లో ఏడవ యూనిట్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా చెప్పారు

ఇందుకు దనవ ప్రణాళిక చివరి నాటికి కండుస్థావన చేయడం జరుగుతుందన్నారు. రామగుండంవద్ద కేంద్ర రంగంలో ఏర్పాటు చేసే సూపర్ థర్మల్ స్టేషన్‌కు అదనంగా దాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

రెండు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు.

రెండేళ్ళలో మొత్తం గ్రామాల విద్యుద్దీకరణ

రెండు సంవత్సరాల తర్వాత రాష్ట్రంలోని మొత్తం గ్రామాల విద్యుద్దీకరణ పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు 7 వ యూనిట్ నిర్మాణాన్ని నిర్ణీతకాలంలోపూర్తి చేసినందుకువిద్యుత్‌బోర్డు అధికార్లను,సిబ్బందిని, కార్మికులను అభినందించారు. 8 వ యూనిట్ పూర్తి అయినప్పుడు ఉద్యోగులకు అదనంగా మరో సౌకర్యం కల్పించగలమని హామీ యిచ్చారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను సక్రమంగా సంపిణీ చేయటానికి రు. 52 కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నదని అంటూ సమర్థవంతంగా విద్యుత్ సంపిణీ జరిగేలా 400 కిలో వాట్ల లైన్‌ను వేయటం జరుగుతుందని అన్నారు.

విద్యుత్ బోర్డు అధ్యక్షులు శ్రీ నార్ల తాతారావు స్వాగతం చెప్పగా 110 మెగావాట్ల కర్కిగల దిగువ సీలేరు మూడవ యూనిట్, నాగార్జున సాగర్ విద్యుత్ కేంద్రంలో 110 మెగావాట్ల కర్కిగల మొదటి యూనిట్‌లను నవంబరులోగా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఇక్కడి 8 వ యూనిట్ డిసెంబర్‌లో ప్రారంభించబడుతుందని చెప్పారు.

విద్యుత్ బోర్డు సాంకేతిక సభ్యులు శ్రీ ఎ. రామచంద్రరావు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, రాష్ట్ర గవర్నరు పంపిన సందేశాలను చదివారు. సాంకేతిక సభ్యులు వై. శ్రీరాములు సాంకేతిక వివేదికను చదివారు, విద్యుత్‌బోర్డు కార్యదర్శి శ్రీ కిర్మ వందన సమర్పణ చేశారు.

విద్యుత్‌బోర్డు ఇంజనీర్ల అసోసియేషన్ సమస్యలను పానుభూతితో పరిశీలిదగలనని ముఖ్యమంత్రి అటు తరువాత హామీ ఇచ్చారు. యూనియన్ అధ్యక్షులు శ్రీ రంగయ్యశెట్టి ముఖ్యమంత్రికి సమ్మానాండం అందజేశారు.

కన్నీటి బొప్పాలలో మద్దుల సుబ్బారావు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 7

రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీ నేటి పాయంత్రం చిన ఓగిరాల సందర్శించినప్పుడు భూస్వాములచే హత్యచేయబడిన హరిజనుడు మద్దుల సుబ్బారావు కన్నీటి రూపంలో స్మరించబడ్డాడు.

సుబ్బారావు భార్య శ్రీమతి నాగరత్నమ్మ గవర్నరు ముందు పట్టా తీసుకున్న సమయంలో కన్నీరు కార్చారు. శ్రీమతి శారదా ముఖర్జీ అమెను ఆప్యాయతతో తట్టి చేతితో కన్నీటిని తుడిచారు.

సభలో ఒక్కసారి చేతి వస్త్రాన్ని విందబడిన సుబ్బారావు సభా వేదిక ముందున్న వందలాది హరిజనులకు ఆ కన్నీటి రూపంలో కన్పించారు.

500 మంది పికెటింగ్

విజయవాడలో

విజయవాడ అక్టోబరు 7

ధరల తగ్గింపుకు పటిష్టమైన చర్య తీసుకోవాలని, ఇళ్లస్థలాలకు వెంటనే పట్టాలివ్వాలని డిమాండు చేస్తూ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన దాదాపు 500 మంది నేడు విజయవాడ తాలూకా కార్యాలయంవద్ద పికెటింగ్ చేశారు.

కార్మికపురం, దుర్గాఅగ్రహారం, సీతారాంపురం, చుట్టుగుంట, బ్రహ్మానందరెడ్డి నగర్, గులాంమొహిద్దీన్ నగర్, మాచవరం, కిస్తూరిబాయిపేట, గిరిపురం, మోగల్రాజపురంలకు చెందిన వారు ఈ రోజు పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పికెటర్ల తరపున ఒక ప్రతినిధివర్గం తహశీల్దారుకు మెమొరాండం సమర్పించింది. పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు కె. వెంకట నారాయణ, పోలిశెట్టి సుబ్బారావు, తలసాని రాధాకృష్ణ వేమూరి నాగేశ్వరరావు ఎస్. భిక్షం పట్టణ యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి శ్రీ ఎస్ కె బాబు మహిళా సమాఖ్య నాయకురాలు శ్రీమతి సమిత్ర, జి. రజని ప్రతినిధి వర్గంలో వున్నారు.

పికెటింగ్ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పికెటింగ్ కార్యక్రమంలో విజయవాడటెంపర్ డిపోవర్కర్స్ యూనియన్, సామిల్ వర్కర్స్ యూనియన్ సభ్యులుకూడా పాల్గొన్నారు. తాలూకా కార్యాలయంకు ప్రదర్శనగా వెళ్ళారు. ప్రదర్శనకు శ్రీయుతులు రెడ్డి శ్రీహరి, అమరావతి లక్ష్మణ, అంకిరెడ్డి వెంకటేశ్వరరావు, కొరాడ కనకారావు, గొర్రెల సూర్యనారాయణ, కిల్లి నరసింహులు, పోలిరెడ్డి రామ్మూర్తి, గాడిక్రిష్ణమ్మ, కత్తులరాయుడు అంగి ముక్కంటి, కె శేఖర్, గోగా శేఖర్, బాలాలు, రెడపొంగు వసంతరావు మహిళా సమాఖ్య తరపున కె. కన్నమ్మ, జి సీతమ్మ, మోదుగు వీరమ్మ, ఇజ్జాడ మహాలక్ష్మమ్మ నాయకత్వం వహించారు.

భారత్‌కు రు. 140కోట్ల పశ్చిమ జర్మనీ సాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

భారత్‌కు పశ్చిమజర్మనీ సాయం 1977.78లో రు 140 కోట్లరుపైగా ఉండవచ్చు ఇందులో రుణాల తిరిగి చెల్లింపు క్రింద రు 11 కోట్లను పరిగణిస్తారని తెలియ వచ్చింది.

బంగారం బదులుగా జాతీయ పొదుపులో పెట్టుబడి

మహిళలకు విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 7

మధ్యతరగతి గృహిణులు జాతీయ పొదుపు ఉద్యమంలో పాల్గొని ప్రోత్సహించాలని విజయవాడ ఇన్నర్‌వీల్ క్లబ్బు సభ్యులకు రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ నేడిక్కడ సలహా యిచ్చారు.

బంగారం బదులుగా జాతీయ పొదుపులో పెట్టుబడి పెడితే మంచి వడ్డీ అందించగలదని ఆమె అన్నారు. కుల, మత భేదాలు తొలగింపుకు కృషి చేయాలని, మహిళల ద్వారానే యిది సాధ్యం కాగలదని ఆమె అన్నారు. ఇన్నర్‌వీల్‌క్లబ్ సభ్యులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి పేదల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇన్నర్ వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి సూరకల్లం గోవర్ధనరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి శ్రీమతి మైత్రి మంగరాజు క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్

సెక్సుహాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
కనకదుర్గపేట, మ్యాటినీ షోకి ఎదురుగా, విజయవాడ-2 (A.P)

మరియు వ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

విద్య

వినుకొండలో మహిళామండలిచే నడుపబడుతున్న కండెన్సర్ కోర్సు 77-79వ 2వ బ్యాచ్ ఈ నెల 21నుండి ప్రారంభమగును యస్ యస్ సి. మెట్రిక్ చదవకలిగిన స్త్రీలు VII క్లాసు ప్యాసయి, 18 సంవత్సరాలు దాటినవారు 17-10 77 లోపల దరఖాస్తులు పంపుకోవచ్చును. వెలకు రు 10/ స్టయిపెండు ఉచితవిద్య కోసం వసతులు గలవు. ఈ నెల 20న జేరిన ఆరుగురు ఇంటర్వ్యూకు తమకార్డు పిలిచినవారవలెను

బి. లక్ష్మీదేవి (ప్రెసిడెంట్)
(ప్రెసిడెంట్)

వమోజన శ్రీ పంక్తి ప్ర విద్యాలయం నుంచూరు జిల్లా కొత్తపేట వినుకొండ

ఫిష్‌ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ

చేపల పెంపకందారులుగా శిక్షణ పొంది, ఉత్తరోత్తర సాంద్ర మత్స్య ఉత్పత్తి అభివృద్ధి పథకంలో పాలొనేందుకు కరీంనగర్ జిల్లాలోని మెట్పల్లి, జగిత్యాల తాలూకాల నుండి దరఖాస్తుల ఫిష్‌ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ కరీంనగర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోరుతున్నారు.

దిగువ పేర్కొన్న గ్రామాల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును

మెట్పల్లి తాలూకా	జగిత్యాల్ తాలూకా
(1) మెట్పల్లి (2) ముత్యంపేట, (3) రామన్నపేట 4) కత్తాపూర్, (5) చేంబర్తి (6) మోహన్‌రావుపేట, (7) మల్లాపూర్, (8) కోరట్ల	1 మోతెపల్లి 2 అల్లిపూర్ 3 చెర్లపల్లి 4 దైదల్ 5 రామాజీపేట

1. అర్హతలు :

దరఖాస్తు చేయడానికి దిగువ అర్హతలు కలిగి వుండాలి

అభ్యర్థుల 35 సంవత్సరాల వయస్సు దాటి వుండరాదు కనీస విద్యార్హత 8 వ తరగతి పూర్తిచేసి వుండాలి స్థానిక భాషలో చదువగలు, వ్రాయగలు సమర్థత కలిగి వుండాలి.

లేదా

స్వంత కొలను కలిగి వుండి చేపల పెంపకాన్ని చేపట్టదలచిన అభ్యర్థులు స్థానిక భాషలో బాగా చదవగలు వ్రాయగలు సామర్థ్యం కలిగి వుండాలి

లేదు

స్థానిక భాషలో చదువగలు వ్రాయగలు సామర్థ్యం కలిగి వుండి చేపల పెంపకంలో కొంత పరిజ్ఞానం కలిగి వుండి ప్రభుత్వ నిబంధనలకు చేపల పోషణకు లీజులు తీసుకున్నవారు.

లేదా

స్థానిక భాషలో చదువగలు వ్రాయగలు సామర్థ్యం కలిగి వుండి చేపల పెంపకానికి కృతనిశ్చయులై మత్స్యకారుల సహకార సంఘం సభ్యులై వుండి సహకార సంఘం చేపల పోషణకు లీజులు తీసుకున్నవారు

2 శిక్షణ.

చేపల పెంపకంలో పరిజ్ఞానం కలిగి ఎంపిక చేయబడిన అభ్యర్థులు అన్నిరోజులూ వారికి కరీంనగర్‌లోని ఇన్లాండ్ ఫిషరీస్ ట్రైనింగ్ సెంటర్‌లో నెలకు రు 135 ల స్టయిపెండుపై మూడు మాసాలకు మించకుండా శిక్షణ గరపబడును

3 షరతులు

1 ఎంపిక చేయబడిన అభ్యర్థులు వారికి కేటాయించిన నీటి ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి తగు పెట్టుబడి పెట్టడానికి ఎజెన్సీ యిచ్చే మూడవదశ సహాయం మేరకు అందులో చేపలు పెంచడానికి ట్రైనింగుకు పంపే ముందే అంగీకరించాలి మత్స్య పెంపక ప్రాంతం సమయమైన ఎజెన్సీతో అవసరమయితే ప్రభుత్వంతో/స్థానిక సంస్థతో అభ్యర్థులు ఒప్పందానికి రావలసి వుంటుంది ఇతరులు అభ్యర్థి పెట్టుబడి పెట్టలేని స్థితిలో వుంటే నీటి ప్రాంతం అభివృద్ధికి [illegible] ఆర్థిక సహాయక సంస్థకు అవసరమయిన రుణానికి దరఖాస్తు చేయాలి ఆ రుణాన్ని ఎజెన్సీ వారితో మూడవ మెరకు వినియోగించాలి. అతను ఎజెన్సీ సూచించినట్లు చేపల పెంపకాన్ని, చేపల పట్టడాన్ని మార్కెటింగును నిర్వహించాలి పట్టిన చేపల గ్రూప్‌ను పథకాన్ని ఎజెన్సీ నిర్దేశించిన కూపన్‌లో విరివి సంపడానికి అభ్యర్థి అంగీకరించాలి

2 ఎజెన్సీ నిర్దేశించిన రికార్డులలో తమ పని రికార్డును నిర్వహించడానికి అవసరమైనప్పుడు దాఖలు చేయడానికి అభ్యర్థులు అంగీకరించాలి.

4 ఏజెన్సీ అందజేసే సేవ :-

1 సాంద్ర పద్ధతిలో చేపల పెంపకాన్ని నిర్వహించేందుకు స్వంత కొలనులు ఏర్పరుచుకొనేందుకు పల్లపు ప్రాంతాల వారికి దీర్ఘకాలిక లీజులపై ప్రభుత్వ నిబంధనలు ఇప్పించే ఏర్పాటును ఎజెన్సీ చేస్తుంది

2 కొలనుల మరమ్మతులకు కొత్త కొలనులను త్రవ్వడానికి పథకాలను ఎస్టిమేట్లను అభ్యర్థులకు ఎజెన్సీ అందజేస్తుంది

3. పెట్టుబడి నిమిత్తం అభ్యర్థులు ఆర్థిక సహాయక సంస్థల నుండి/ప్రభుత్వం నుండి అవసరమయిన రుణం ఇప్పించే ఏర్పాటును ఎజెన్సీ చేస్తుంది

4 మత్స్య పెంపకందార్లకు ఈ దిగువ సబ్సిడీలు ఇవ్వ తలపెట్టబడింది కొలను త్రవ్వకం వ్యయంలో 2 శాతం, యూనిట్టులో 50 శాతం, పనిముట్ల వ్యయంలో 25 శాతం శిక్షణ వ్యయం 100 శాతం

5. ఎక్స్‌టెన్షన్ సర్వీసులు అందచేయబడతాయి.

6 చేప గ్రుడ్లతో పాటు పనిముట్లన్ని సరఫరా చేయబడతాయి.

7 చేపలు పట్టడం, మార్కెటింగును నిర్వహిస్తుంది

8 ఆర్థిక సహాయక సంస్థలు ప్రభుత్వం నుండి తీసుకున్న రుణాలు చెల్లించు వాయిదాలను ఎజెన్సీ వసూలు చేసి మనకిస్తే ఏర్పాటు చేస్తుంది

5 దరఖాస్తులు :

అభ్యర్థులు తెల్ల కాగితంపై దిగువ వివరాలను పూర్తి చేసి 15 10 77 న లేదా అంతకు ముందు చీఫ్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరకు అందేలా పంపాలి

1 పూర్తి పేరు - వయస్సు.

2 తండ్రి పూర్తి పేరు వయస్సు.

3 అభ్యర్థియొక్క వివరమైన పోస్టల్ చిరునామా.

4 ఎవరైన ప్రతిపాదిస్తే అభ్యర్థిని ప్రతిపాదిస్తున్న ఆ మత్స్యకారుల సహకార సంఘం పేరు లేదా మరేదైన సంస్థ అయితే ఆ సంస్థ పేరు

5 సాంద్ర పద్ధతిలో చేపల పెంపకంలో శిక్షణ పొందగోరితే ఏజెన్సీతో ఆర్థిక సహాయం సంస్థతో/ ప్రభుత్వంతో అవసరమైన ఒప్పందం కుదుర్చుకొడానికి అంగీకారం తెలియచేయాలి.

6. అభ్యర్థి స్వంతంగాగాని, లేదా ఇతరత్రా దీర్ఘకాలిక లీజుపైగాని చేపల పెంపక కొలను కలిగివుంటే దాని కొలతలు. ప్రస్తుత పరిస్థితి, ప్రస్తుతం చేపల్ని పెంచుతున్న వివరాలను ఇవ్వాలి

7. ఐదు ఆరు అంతకంటే ఇవాలు అవును అని అయితే, అభ్యర్థి ఏజెన్సీ నూతనపద్ధతి, సంహారా సమన్వయించి చేపల పెంపకాన్ని వృద్ధి పరచడానికి ఇష్టపడుతున్నారా.

8 ఐదు, ఆరు అంతకంటే ఇవాలు కాదు అని అయితే అభ్యర్థి ఏజెన్సీ ఏర్పాటు చేసినట్లుగా దీర్ఘకాలిక లీజుపై నీటి మడుగులను తీసుకోడానికి, ఎజెన్సీ నూతనపద్ధతి సహకార సమన్వయం చేపల అభివృద్ధికి యిష్టపడుతున్నారా.

9 అభ్యర్థికి గమనిక చేపలకొలనుగా మార్చడానికి అనువైన పల్లపు ప్రాంతం వుంటే దాని వివరాలు ఇవ్వవచ్చు.

10 మీకు తెలిసిన ఇదువుడు ప్రముఖ వ్యక్తుల పేర్లు చిరునామాలు.

11 శిక్షణ వ్యయం ఒక వేళ రుణం తీసుకుంటే దాన్ని ఒక వేళ మీరు చెల్లించలేని పక్షంలో దాని హామీకి ఒక పూచీకత్తు పత్రాన్ని జతపర్చాలి లేదా ఏదైనా ఇతర హామీని ప్రస్తావించాలి.

(సం.) సయద్ జైనులబిద్దీన్,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఫిష్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ,
కరీంనగర్.

DIPR 925/77

భారత వైమానికదళ సర్వసన్నద్ధత

ఎయిర్ మార్షల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ అక్టోబరు 7 భారత వైమానిక దళానికి ఐ. ఎ. యస్) తగినంత రక్షణ పాటవం వుందని భారత వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ మూల్గాంకర్ తెలిపారు

వైమానిక దినోత్సవం సందర్భంగా హిందీ పత్రిక "లోక్‌రాజ్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అధునాతనమైన విమానాలకి అత్యధిక వ్యయం అయ్యే దృష్ట్యా తత్ఫలితంగా వున్న విమానాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని, నిర్వహణను మెరుగు పరచుకోవాలన్నది ఐ. ఎ. ఎఫ్ విధానమని పేర్కొన్నారు.

ఎన్నో మధుర ప్రాంతాలలోని అడ్డాలను దెబ్బ కొట్టగలిగిన, ఎక్కువ ఇంధనం తీసుకెళ్ళగలిగిన అత్యంత అధునాతనమైన విమానాలు ఐ. ఎ. ఎఫ్, కు అవసరమని ఆయన అంగీకరించారు.

సంభ్రమాశ్చర్యం గొలిపే వైమానిక విన్యాసాలు

"విమాన స్థావరంపై దాడి చేయడానికి 2 శత్రు కాన్‌బెర్రా బాంబర్లు వొచ్చుకు వస్తున్నాయి ఇంతలో వచ్చి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఉత్తర్వు వచ్చిన క్షణాల్లోనే 4 మిగ్ జెట్ ఫైటర్లు అంటగా గగనంలోకి లేవ్వగా దూసుకు పోయాయి శత్రు విమానాలు వైమానిక స్థావరానికి నష్టం కలుగజేయడానికి ముందుగానే వాటిని అవి అడ్డగించి ధ్వంసం చేశాయి"

సంభ్రమాశ్చర్యాలు గొలిపే విధంగా 20 నిముషాలపాటు మిగ్ ఫైటర్లు విన్యాసాలు జరిపిన అనంతరం వైమానిక దళ కేంద్రానికి చేరిందని ఎయిర్ కమాండర్ శ్రీ ఎస్. కె. జైన్ పత్రికా వారితో మాట్లాడుతూ గగన తలంలో దూసుకు వచ్చే దూరాక్రమణదారులను తిప్పికొట్టడంలో వైమానిక దళానికి గల సంసిద్ధతను పుక్కుటలను శక్తి యుక్తులనుయిది స్పష్టంచేస్తున్నదని పేర్కొన్నారు

